# పాఠశాల విద్యలో పథకాలు/ కార్యక్రమాలు

# సమగ్ర శిక్షా అంటే?

- ప్రస్తుతమున్న సర్వశిక్షా అభియాన్ (SSA), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA), ఉపాధ్యాయ విద్య (TE) పథకాల కలయిక
- వ్యవస్థల స్థాయి ప్రగతిని మరియు పాఠశాల నుండి ఆశించే ఫలితాలను పథక లక్ష్యాల ద్వారా మెరుగుపరచడం.
- పూర్వ పాఠశాల నుండి సీనియర్ సెకండరీ స్థాయిల వరకు 'పాఠశాల'ను కొనసాగించడం.

# సమగ్రశిక్షా – విజన్

విద్యలో సుస్థిరాభివృద్ధి (SDG) లక్ష్యాలకు అనుగుణంగా పూర్వ పాఠశాల నుండి సీనియర్ సెకండరీ స్థాయి వరకు సమ్మిళిత మరియు సమానతతో కూడిన గుణాత్మక విద్యను సాధించడం.

# ప్రతిస్పందన

- సమగ్రశిక్షాయొక్క విజన్ అయిన విద్యలో సమానత మరియు గుణాత్మకతను మీరు ఎలా సాధించగలరు?
- విద్యలో లింగ, కుల, మత ఇతర వివక్షతలను మనం ఎలా తొలగించగలం?
- ఈ వివక్షతలను మీ పాఠశాలలో/ సంస్థలలో తొలగించుటకు మీరు చేసిన ప్రయత్నాలను మీ తోటి వారికి వివరించండి.

# పథకం యొక్క లక్ష్యాలు

- గుణాత్మక విద్యను అందించడం మరియు విద్యార్థులలో అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం.
- పాఠశాల విద్యలో సాంఘిక మరియు లింగ బేధాలను తగ్గించడం.
- పాఠశాల విద్యలోని అన్ని స్థాయిలలో సమానత మరియు సమ్మిళితను నిర్ధారించడం.
- పాఠశల వసతుల కల్పనలో కనీస ప్రమాణాలు ఉండేలా చూడడం.
- వృత్తి విద్యను ప్రొత్సహించడం.
- RTE- 2009 చట్టం అమలుకు రాష్ట్రాలకు సహకారం అందించడం.
- ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించి SCERT, DIETలను నోడల్ ఏజెన్సీలుగా గుర్తిస్తూ వాటిని బలోపేతం చేయడం, ఆధునీకరించడం.

# పథకం యొక్క లక్షణాలు

- పాఠశాలను సీనియర్ సెకండరీ స్థాయికి పెంచడం ద్వారా పాఠశాల అందుబాటులో లేని ప్రాంతాలకు సౌకర్యాలను విస్తరించడం.
- పాఠశాలల్లో నిర్ధారిత నియమాలననుసరించి సరిపడునంత మౌళిక వసతులు అందుబాటులో ఉండునట్లు చూడడం.

❖ గ్రంథాలయ గ్రాంటు

- రూ. 5,000 నుండి రూ. 20,000 ప్రతి పాఠశాలకు, ప్రతి సం॥రము.

❖ కాంపోజిట్ స్కూల్ గ్రాంటు

- రూ. 25,000 నుండి 1 లక్ష వరకు విద్యార్థుల నమోదు ఆధారంగా
- 10% CSG స్వచ్ఛత కార్యాచరణ ప్రణాళికపై ఖర్చు చేయడం.

❖ క్రీడా గ్రాంటు:

- రూ. 5,000 ప్రాథమిక పాఠశాలలకు
- రూ. 10,000 ప్రాథమికోన్నత పాఠశాలలకు
- రూ. 25,000 సెకండరీ మరియు సీనియర్ సెకండరీ పాఠశాలలకు

- ❖ CWSN గ్రాంటు:
- రూ.3,500 ప్రతి సం॥ము ప్రతి విద్యార్థికి
- రూ.200 CWSN బాలికలకు స్టైఫండ్ ప్రతి నెలకు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు

- ❖ పిల్లల యూనిఫారం:
- రూ.600 ప్రతి విద్యార్థికి ప్రతి సం॥రము

- ❖ పాఠ్యపుస్తకాలు:
- రూ.250 ప్రతి విద్యార్థికి, ప్రతి సం॥రము ప్రాథమిక స్థాయిలో
- రూ.400 ప్రతి విద్యార్థికి, ప్రతి సం॥రము ప్రాథమికోన్నత స్థాయిలో
- KGBV ల తరగతుల పెంపు (తరగతి 8 నుండి తరగతి 12 వరకు)

# సమగ్ర శిక్షా యొక్క ప్రధాన ఉద్దేశ్యం

- రెండు ‘ T ’లను మెరుగుపరచడం – ఉపాధ్యాయులు (T) మరియు సాంకేతిక విద్య (T).
- అన్ని స్థాయిలలో విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం.
- అన్ని పాఠశాల స్థాయిలలో ట్రాన్సిషన్ రేటు మెరుగుపరచడం.
- పిల్లలందరూ పాఠశాల విద్యను పూర్తి చేయడం కొరకు సార్వత్రిక అందుబాటు కల్పించి సహకరించడం.
- ఏకీకృత శిక్షణా క్యాలెండర్, పెడగాజీలో నవకల్పనలు, మెంటరింగ్ మరియు మానిటరింగ్ ద్వారా వివిధ విభాగాల మధ్య ప్రభావవంతమైన సహకారాన్ని సాధించడం.

# పథకంలోని అంశాలు

- పూర్వ పాఠశాల విద్య
- పడే భారత్ – బడే భారత్ : గ్రంథాలయ గ్రాంటు
- ఖేల్ ఇండియా – ఖిలే ఇండియా : స్పోర్ట్స్ గ్రాంటు
- కాంపోజిట్ పాఠశాల గ్రాంటు
- సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం.
- కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు
- పాఠశాల భద్రత మరియు స్వీయరక్షణకై శిక్షణ

- ఏక్ భారత్ – శ్రేష్ట్ భారత్ : రంగోత్సవ్
- పాఠశాల ఆధారిత మదింపు
- యువ మరియు పర్యావరణ క్లబ్బుల ఏర్పాటు
- రవాణా మరియు ఎస్కార్టు సౌకర్యాలు
- ఉచిత యూనిఫారాలు
- ఉచిత పాఠ్యపుస్తకాలు
- CRC, MRC మరియు SMCల బలోపేతం

- UDISE +
- ప్రగతి గ్రేడింగ్ సూచికలు
- షాగున్ పోర్టల్ – డిజిటల్ వనరులు, మానిటరింగ్, షాగునోత్సవ్
- ఉపాధ్యాయులకు జాతీయ స్థాయి అవార్డులు
- స్వచ్ఛ విద్యాలయ అవార్డులు

# వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు

- నలికలి – కర్నాటక
- గణిత కాలిక ఆందోళన్
- కృత్యాధార అభ్యసనం (ABL) – తమిళనాడు
- సప్నోంకి ఉడాన్ – బడి బయటి పిల్లలకు విద్య అందించడం
- బహుభాషా విద్య – ఒరిస్సా
- ప్రజ్ఞ – ABC నమూనా – గుజరాత్